Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 205 | Monday : 21.07.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :205 | సోమవారం 21 జూలై 2025 | వెల : 3 | పేజీలు : 4



## తప్పుడు ప్రచారం తగదు

- పాశ్చాత్య మీడియాకు కేంద్ర మంత్రి చురకలు
- విమాన ప్రమాదంపై తుది నివేదిక రాకుండానే వ్యాఖ్యలు చేయడం మంచి పని కాదు
- ఏఏఐబీపై నాకు నమ్మకం ఉంది. బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేయడంలో ఏఏఐబీ అసాధారణ ప్రతిభ చూపించింది
- దర్యాప్తుపై తుది నివేదిక రాకుండా ఎవరూ ఎలాంటి నిర్ధారణకు రావద్దు'

### మిథున్‌రెడ్డికి 1 వరకు

# రిమాండ్

- రాజమండ్రి జైలుకు తరలింపు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

లిక్కర్ కేసులో వైసిపి ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి విజయవాడ ఎసిబి కోర్టు ఆగస్టు ఒకటి వరకు రిమాండ్ విధించింది. ఆయనను ఆదివారం సాయంత్రం రాజమండ్రి సెంట్రల్ జైలుకు పోలీసులు తరలించారు. తొలుత వైద్య పరీక్షల కోసం విజయవాడలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం ఆయనను ఎసిబి కోర్టులో ప్రవేశపెట్టారు. మిథున్‌రెడ్డి అరెస్టుకు 29 కారణాలను సిట్ అధికారులు కోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు. ఈ కేసులో ఎ–4గా ఉన్న ఆయనపై సెక్షన్లు 409, 420, 120(బి), రెడ్‌విత్ 34, 37, ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్ట్ 7, 7ఎ, 8, 13(1)(బి), 13(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సిట్ తరపున కోటేశ్వరరావు, మిథున్‌రెడ్డి తరపున సీనియర్ అడ్వకేట్ నాగార్జున రెడ్డి వాదనలు వినిపించారు. సిట్ తరపున అడ్వకేట్ వాదనలు వినిపిస్తూ..లిక్కర్ స్కామ్‌లో మిథున్‌రెడ్డిది - మిగతా3లో



### రాజకీయకుట్రలో భాగంగానే

# మిథున్‌రెడ్డి అరెస్ట్

: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి** : రాజకీయ కుట్రలో భాగంగానే రాజంపేట వైసిపి ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని తప్పుడు కేసులో ఇరికించి జైలుకు పంపారని వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఎక్స్ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. మిథున్‌రెడ్డి అరెస్ట్‌ను ఆయన ఖండించారు. బెదిరింపులు, హింస, లంచాలు, ప్రలోభాలతోనే ఈ కేసు అని జగన్ పేర్కొన్నారు. ప్రజల తరపున పోరాడే వారి గొంతు మూయించే కార్యక్రమం తప్ప మరొకటి కాదన్నారు. వరుసగా మూడు సార్లు ఎంపిగా ఎన్నికైన మిథున్‌రెడ్డిని బలవంతపు వాంగ్మూలాల ద్వారా తప్పుడు కేసులో ఇరికించారన్నారు.



## ‘ఆ టైమ్‌లో కిటికీలు తెరిచే ఉంచొచ్చు’

- విమాన ప్రయాణికులకు డీజీసీఏ వరం
- ల్యాండింగ్, టేకాఫ్ సమయంలో కిటికీలో నుంచి బయటకు చూడాలనే ప్రయాణికుల ఆశ నెరవేరనున్నది
- విమానాశ్రయాలలో గ్రౌండ్ లేదా ఏరియల్ ఫోటోగ్రఫీపై నిషేధం కొనసాగుతుంది

## నేను డీకే పేరు చెప్పాలా? మీరు నాకు సూచిస్తారా?

సీఎం సిద్ధరామయ్య అసహనం

### సింహవాహిని అమ్మవారి ఆలయాన్ని

# అభివృద్ధి చేస్తాం

- గోల్కొండలో మొదలైన ఉత్సవాలు, సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల వరకు జరుగుతున్నాయి
- బోనాలు ప్రశాంతంగా అత్యంత భక్తి భావంతో కొనసాగుతున్నాయి
- దాదాపు రూ.1290 కోట్లతో దేవాదాయ శాఖకు నిధులు విడుదల చేశామని వెల్లడి



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

బోనాలు తెలంగాణ సంస్కృతిలో అనాదిగా కొనసాగుతూ వస్తున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. గోల్కొండలో మొదలైన ఉత్సవాలు, సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల వరకు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఆదివారం లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని మల్లు భట్టి విక్రమార్క దర్శించుకున్నారు. అమ్మవారికి మంత్రులు మల్లు భట్టి విక్రమార్క - మిగతా3లో



ఆదిత్య ఠాకరే, ఫడ్నవిస్ మంతనాలు

## ఊపందుకున్న ఊహాగానాలు

- తాజాగా ఉద్ధవ్ ఠాక్రే, సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ మళ్లీ కలుస్తారనే ఊహాగానాలకు తెర
- శివసేన (యూబీటీ) నేత ఆదిత్య ఠాక్రే, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ముంబైలోని ఓ హోటల్‌లో కలుసుకున్నట్లు సమాచారం

### చదువు ఒక్కటే కాదు

# ఆటపాటలకూ మార్కులు!

- ఇక 360 డిగ్రీల ప్రోగ్రెస్ కార్డు!!
- జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా సమగ్ర అభివృద్ధి పత్రం
- విద్యార్థుల స్థాయి చదువుల్లోనే కాదు క్రీడల్లోనూ
- 24 లక్షల మంది విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు పంచేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధం




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

హోలి స్టిక్ ప్రోగ్రెస్ కార్డు. తెలంగాణ పాఠశాల విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి చదువుతున్న సుమారు 24 లక్షల మంది విద్యార్థులకు దీన్ని అందజేసేందుకు రంగం సిద్ధమవుతోంది. విద్యార్థుల స్థాయి చదువుల్లోనే కాదు, క్రీడలు వంటి వాటిలో వారి ప్రతిభ, కుటుంబం, ఆరోగ్యం, వారి లక్ష్యాలు ఇలా సమగ్ర వివరాలను ఈ కార్డులో పొందుపరుస్తారు. దీనిలో 8 నుంచి 10 పేజీలు ఉంటాయి. దీని నమూనాను రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్టీ) రూపొందిస్తోంది. దీనిని వచ్చే నెల చివరికల్లా అందించాలని విద్యాశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. శక్తి సామర్థ్యాలు అంచనా వేసే సమగ్ర ప్రగతి పత్రం : విద్యార్థులు పరీక్షల్లో తెచ్చుకునే మార్కులనే ఇంతవరకూ పరిగణలోకి తీసుకునే వారు. ఇకపై వారి శక్తిసామర్థ్యాలు అంచనా వేసేందుకు 360 డిగ్రీల కోణంలో పరిశీలించి, వారి ప్రగతి కార్డును రూపొందించాలని జాతీయ నూతన విద్యావిధనం–2020 సిఫారసు చేసింది. విద్యార్థుల్లో కొందరు చదువుల్లో ముందుండవచ్చు, మరికొందరికి క్రీడలు, - మిగతా3లో

# పార్టీ కన్నా దేశమే ముఖ్యం’



- మా పార్టీని ఇష్టపడే వారి కోసమే కాకుండా, భారతీయులందరి కోసం మాట్లాడతాను.
- ఎవరైనా సరే పార్టీ ప్రయోజనాల కన్నా దేశానికే ప్రాధాన్యత ఇవ్వాలి
- జాతీయ ఐక్యత అనేది రాజకీయ వైరాన్ని అధిగమించాలి
- 'దేశం ప్రమాదంలో ఉన్నప్పుడు విభేదాలను పక్కన పెట్టి, భారతదేశం కోసం పనిచేయాలి
- అప్పుడే మనమంతా శాంతియుతంగా జీవించగలం
- కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్

## జస్టిస్ యశ్వంత్ వర్మ తొలగింపునకు ముహూర్తం ఖరారు?



- సమావేశాల ప్రారంభానికి ఒక రోజు ముందే జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసన ద్వారా తొలగించే ప్రక్రియపై 100 మంది పార్లమెంట్ సభ్యులు సంతకాలు
- ఇంట్లో కాలిన నోట్ల కట్టలు.. విచారణకు సుప్రీం

## శ్రీబాలసుబ్రమణ్యస్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 20:** కుప్పంమండలం చెక్కునత్తం పంచాయతీ కూసురు గ్రామంలోని పెరిపల్లం శ్రీబాలసు బ్రమణ్య స్వామి ఆడికృతిక జాతరసంద ర్భంగా స్వామివారిని దర్శించుకున్న ముప్పై వేల మంది భక్తులు, కావళ్లుతో, వేలు వేసుకుని, తేరు లాగుకుని స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ వారు అందరికీ అన్నదానం ఏర్పాటు చేయడంజరిగింది.కుప్పం నియోజక వర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, డాక్టర్ సురేష్ బాబు, కుప్పం డి.ఎస్.పి పార్థసారథి,రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, తో పాటు అధికసంఖ్యలో భక్తులు, ప్రముఖులు, ఆలయ కమిటీసభ్యులు మణి, కనకరాజు, సుందర్, నాగవేలు, గిరితదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ వారు ప్రత్యేక సర్వీసు ఏర్పాటు చేశారు, పోలీస్ వారు గట్టి బందోబస్తూ నిర్వహించడం జరిగింది. జాతర విజవంతం కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## కడా ఆధ్వర్యంలో ఈ నెల 22 వతేదీన సుమారు 20 కంపెనీలతో మెగా జాబ్ మేళా






**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 20:** కుప్పం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు సువర్ణఅవకాశం. కుప్పం నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం కుప్పం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (కడా) ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ కడ కార్యాలయ ప్రాంగణంలో సుమారు 20 కంపెనీలతో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది. యువగళం పాదయాత్రలో యువనేత, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ఐదేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగుల కల్పనే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుంది. ఇందులో భాగంగానే కుప్పంలో ఈ నెల 22న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నాము. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షిస్తున్నాం. ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కుప్పం డెవలప్మెంట్ అథారిటీ పొలిటికల్ చైర్మన్.

## డిజిటల్ నైపుణ్యాలు అందించడమే లక్ష్యం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 20:** డిజిటల్ నైపుణ్యాలను అందించడమే లక్ష్యంగా కుప్పం ఇంజనీరింగ్ కళాశాల కృషి కొనసాగిస్తుందని జేఎన్టీయూ విశ్వ విద్యాలయం రిజిస్టార్ ప్రొఫెసర్ ఎం కృష్ణయ్య అన్నారు. శనివారం సర్దే ఫౌండేషన్, ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ – నాస్కం భాగస్వా మ్యంతో నిర్వహించిన డిజిటల్ స్కేలతాన్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ బాబు,మెకానికల్ ఇంజనీరింగ్ శాఖాధికా రి గణేష్ లను అభినందిస్తూ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అత్యవసరమైన డిజిటల్ నైపుణ్యాలను అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రిన్సిపాల్ సుధాకర్ బాబు మాట్లాడుతూ నోరు శాతం ఎన్రోల్మెంట్ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## సాయి మాత సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం 59 మంది ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 20:** సాయి మాత సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వనివారణ సంస్థ సహకారంతో ఆదివారం రోజు ప్రభుత్వబాలుర హైస్కూల్‌లో ఉచిత కంటి ఆపరేషన్ల పరీక్షా శిబిరము నిర్వహించబడినది. ఈ శిబిరానికి దాదాపు 220 మంది కంటి రోగులను పరీక్షించి వీరిలో 59 మందికి కంటి ఆపరేషన్ గాను ఎంపిక చేయడం జరిగింది.వీరికి రేపు బెంగళూరులోని శంకరకంటి ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిం చబడును ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది రాజేష్, లావణ్య, నేత్ర, మటార్లపల్లి వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సతీమణి శాంతి రెడ్డి జన్మదిన వేడుకలు..



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 20:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సతీమణి శాంతి రెడ్డి జన్మదిన వేడు కలు వెంకటాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎమ్మెల్యే సతీమణి శాంతి రెడ్డి జన్మదిన సందర్భంగా వెంకటాపురం గ్రామంలో ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు జయరాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్నబ్బా, గోవింద్ రెడ్డి, చిన్నబ్బరాజు, అప్పలరాజు జయరామయ్య పురుషోత్తం బాబు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సతీమణి శాంతి రెడ్డి జన్మదిన వేడుకలు



**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 20:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సతీమణి శాంతి రెడ్డి జన్మదిన వేడుకలు ఎస్ఆర్పురం మండలంలో సాఫ్వేర్ బాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సతీమణి శాంతి రెడ్డి జన్మదినం సందర్భంగా మద్రిపల్లి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్ను పెన్సిల్ బోధన సామాగ్రి అందించారు. అలాగే బెంగళూరులో కరుణాశ్రయ కేన్సర్ ఆస్పత్రిలో సుమారు 60 మంది క్యాన్సర్ రోగులకు పండ్లు డ్రై ఫ్రూట్స్ సాఫ్వేర్ బాలు అందించారు.

## మృత్యుంజయశ్వర స్వామి ప్రధానార్చకుడు రాజశేఖర్ దీక్షితులకు సైవాగమ రత్నఅవార్డు



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 20:** స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు రాజశేఖర్ దీక్షితులకు శైవాగమ రత్న అవార్డు లభించింది. ఈ మేరకు శ్రీసువర్ణ కర్ణాటక శైవాగమ మండలి సత్రం బ్లాక్ గవి పురం బెంగళూరు నందు శ్రీకంఠ శివాచార్య గురుపూజ సందర్భంగా శైవాగములో ఉత్తీర్ణులైన పలు ఆగమికులను సత్కరించింది, ఇందులో భాగంగా రాజశేఖర్ దీక్షితులకు అవార్డును ఇచ్చి సత్కరించారు. రాజశేఖర్ దీక్షితులు గత కొన్ని సంవత్సరాలుగా ఆగమికులుగా పార్యంపర ధర్మాన్ని కొనసాగిస్తున్నారని గుర్తించబడింది. శైవాగమ అవార్డును బెంగళూరు మధుసూదనా ఆనందపురి ఓంకారి హిల్స్ ఆశ్రమం ఉత్తరహళ్లి డాక్టర్ ఎస్సోమ సుందర దీక్షితులు మండల అధ్యక్షులు వారిచే ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయోచకులు కామికా ఆగం (శైవాగంలో భాగం) పుంగనూరు జమీందారీ ఆస్థానంలో మొదటగా పండితులు కనుకున్నారని ఈ సభలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువులు బెంగళూరుకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## గంగమ్మ సేవలో మదనపల్లి కోర్టు న్యాయమూర్తి కీర్తన



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 20:** శక్తిక్షేత్రం బోయకొండగంగమ్మను మదన పల్లి జూనియర్ సివిల్ జడ్జి,కీర్తన దర్శించుకున్నారు. ఆలయ ఉప కమిషనర్ ఈవో ఏకాంబరం సాదరంగా ఆహ్వానం, పలికిఅమ్మవారి దర్శనభాగం కల్పించారు. అనంతరం వేద ఆశీర్వాదం పవిత్ర తీర్థ ప్రసాదవినియోగం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా నంద్యాలకు చెందిన ఫారెస్ట్ రేంజర్ ఈశ్వరయ్య మహేశ్వరమ్మలు గో సంరక్షణ పథకానికి గాను రూ 69200లు విరాళంగా అందించారు. వీరిని సైతం ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు.

## బోనాల జాతరలో తెదేపా మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 20:** అన్నమయ్యజిల్లా చిన్నమండెం బోనాల జాతరలో తెలుగుదేశం పార్టీ నుంచి మండల పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు, అక్కడ రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి నివాసంలో జరుగుతున్న బోనాల జాతరకు తరలి వెళ్లి పూజల్లో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్ల రామచంద్ర రెడ్డిని కలిసి అనంతరం మంత్రి రాంప్రసాద్ రెడ్డి, నివాసానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూల చంద్రమౌళి, కుమార్ రెడ్డి, బోయకొండ సుబ్బు, వెంకటరమణ, శంకర్ రాజు, సురేంద్ర, మండలం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టు రాజకీయ కుట్ర

**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 20:**



రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అరెస్టు రాజకీయకుట్రలో భాగమేనని వైసిపి మండల అధ్యక్షుడు నాగభూషణ రెడ్డి అన్నారు. మద్యం కుంభకోణంలోఎంపీ వెంకట మిధున్ రెడ్డి పాత్ర ఉందని ఆరోపిస్తూ సిట్ అధికారులు అరెస్టు, చేసిన విషయం విధితమే ఇందుకు నిరసనగా ఆదివారం వైకాపా ఆధ్వర్యంలో స్థానిక వెంకట రమణ భవనం నందు విలేకరుల సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగభూషణ రెడ్డి ప్రసంగిస్తూ కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటినుంచి మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపైన కక్షసాధింపు చేస్తున్నారని విమర్శించారు. ఇందులో భాగంగానే మద్యంకేసులో అక్రమంగా అరెస్టుచేశారని ఆరోపించారు. ఇలాంటి చర్యలు ప్రభుత్వంమానుకోవాలని అన్నారు. ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఇకపై ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఇటీవల బంగారు పాల్యంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డివచ్చిన సందర్భంలో రైతులు ప్రజలు అధిక సంఖ్యలో నీరా జనాలు పలికారని రాబోయేకాలంలో వైసిపి మరింత పుంజుకుంటుంది. అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై కేసులు బనాయించడం, మానుకోవాలని ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ ఉపాధ్య క్షుడు చౌడేపల్లి జడ్పిటిసినడింపల్లి దామో దర్ రాజు బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ మాజీ ఎంపీపీలు అంజిబాబు రుక్మిణమ్మ రాష్ట్ర వైసీపీ విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ మండల ఉపాధ్య క్షుడు నరసింహులు యాదవ్ గ్రీవెన్స్ సెల్ జిల్లా కార్యదర్శి పవన్ రాయల్ మండల వైసీపీ కార్య దర్శి నాగరాజా మోహన్ రాయల్ వెంకటరమణ మండలంలోని వైకాపా నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా నడివీధి గంగమ్మ జాతర.



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 20:** అన్నమయ్యజిల్లా పీలేరు పట్టణంలోని బండ్ల వంకలో వెలసిన నడివీధి గంగమ్మ జాతరఘనంగా జరిగింది. పీలేరువ్యవసా య మార్కెట్ కమిటీచైర్మన్ పురం రామ్మూర్తి ఆధ్వర్యంలో బాజా భజంత్రీలు మేళతాళాలతో బండ్లవంక వీధుల్లో నడివీధి గంగమ్మజాతర అంగరంగ వైభ వంగా జరిగింది.మహిళలు భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని భక్తిశ్రద్ధలతో కుండ దీపా లతో బండ్లవంక వీధుల్లో ప్రతిఏడాది అన వాయితీగా వస్తున్న జాతరను అత్యంత వైభవంగా ఊరేగింపు జరిపారు.కమిటీ సభ్యులు,పాటు ప్రజలు సాంప్రదాయంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్య క్రమంలో టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు పురం రెడ్డమ్మ టిడిపినాయకులు పోలిశెట్టి సురేంద్ర ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపంజాణి మండలం కొలతూరులో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివశంకర్



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 20:** పెద్దపంజాణి మండలం కొలతూరు గ్రామపంచాయతీ మరియు గ్రామము నందు పలమనేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు అమరావతి పరిరక్షణ కమిటీ మెంబర్ బివిఎం శివశంకర్ ఆదేశాను సారం మండల ప్రెసిడెంట్ శంకర్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపంజాణిమండలం కొలతూరు గ్రామం, పంచాయతీ నందు ఈరోజు పల్లె పల్లె కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పర్యటించడం జరిగింది. ఈ గ్రామంలో రోడ్లు బాగాలేవు, ఈ గ్రామంలో పూర్తిగా రోడ్డుకాలువలు కొంతమందికి బాత్రూంలు లెట్రిన్లులేవు.కాలువలు లేనం దున గ్రామంలో మురికినీరు వాననీరు బాత్రూంనీరు రోడ్డుపైన నిలువలు ఉంటు న్నాయి, దీనివల్ల సీజనల్ వ్యాధులు ప్రబలుతాయి కావున అధికారులు దీని పైన దృష్టి పెట్టి ఆ గ్రామానికి కావలసిన మౌలికవసతులను కలగజేయాలని విన్న వించుకుంటున్నాము,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జయశంకర్ కుమార్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు దొరస్వామి, ఎస్ ఎస్ఎల్ ప్రెసిడెంట్ రెడ్డప్ప,బీసీ సెల్ ప్రెసిడెంట్ లక్ష్మణ,మండల ఉపాధ్యక్షుడు చిన్న మల్లప్ప,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అరెస్టు రాజకీయ కుట్ర మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 20:** అన్నమయ్యజిల్లా పీలేరు,రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, అరెస్టు రాజకీయకుట్రలో భాగమేనని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మద్యం కుంభకోణంలో ఎంపీ పాత్ర ఉందని ఆరోపిస్తూ సిట్అధికారులు అరెస్టు చేసిన విషయం విధితమే, ఈ సందర్భంగా మాజీఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత అప్పటినుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం పైన కక్ష సాధింపు చేస్తున్నారని విమర్శించారు. ఇందులో భాగంగానే మద్యంకేసులో అక్రమంగాఅరెస్టు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కంభం భాస్కర్ రెడ్డి,చంద్రారెడ్డి చిన్న ఎల్లప్ప నారే వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రమణ్యస్వామి వారిని దర్శించుకున్న స్టార్ కృష్ణ దంపతులు!

**రూ5555/ విరాళం అందజేసిన స్టార్ కృష్ణ!**



**ఏర్పేడు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,** కృత్తిక నక్షత్రం సందర్భంగా పాపానాయుడు పేటలో వెలసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్య స్వామి వారిని ఆదివారం స్టార్ కృష్ణ దంపతులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు. ఈ సందర్భంగా స్టార్ కృష్ణ మాట్లాడుతూ గతంలో ఆడి కృత్తిక రోజున తలనీలాలు సమర్పించుటకు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి, తమిళనాడులోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంకు భక్తులు వెళ్ళేవారని, అయితే ప్రస్తుతం పాపానాయుడు పేటలోనే అత్యంత సుందరంగా, తలనీలాలు సమర్పించుటతోపాటు, అన్ని సౌకర్యాలతో సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయం నిర్మించడం ఈ ప్రాంతవాసుల అదృష్టమని స్టార్ కృష్ణ అన్నారు.ఆలయ నిర్వాహకులకు తన అభినందనలు తెలియజేస్తూ తనవంతుగా ఆలయధర్మకర్త నాగ.మురగప్ప కి రూ 5,555/లు విరాళంగా అందజేశారు.ఆలయ ధర్మకర్త నాగ.మురగప్ప మరియు ఆలయ పూజారి స్టార్ కృష్ణను కండువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరి,చెంగప్ప,విష్ణు తదితరులు పాల్గొన్నారు

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# మిథున్‌రెడ్డికి 1 వరకు రిమాండ్

-మొదటిపేజీ తరువాయి

కీలకపాత్ర అని, లిక్కర్ స్కామ్ మనీ ట్రైల్‌లో ఆయన పాత్రపై స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని అన్నారు. మిథున్‌రెడ్డి తరపున అడ్వకేట్ నాగార్జునరెడ్డి వాదనలు వినిపిస్తూ రిమాండ్ విధించే పక్షంలో నెల్లూరు జైలుకు పంపాలని, ఆయన వై కేటగిరి భద్రతలో ఉన్నందున ప్రత్యేక బ్యారెక్‌లోకి తరలించాలని కోరారు. అరెస్టు సమాచారాన్ని లోక్‌సభ స్పీకరుకు ముందస్తుగా తెలపలేదని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. సిట్ తరపున అడ్వకేట్ గుంటూరు జైలుకు పంపాలని న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. చివరికి ఎసిబి కోర్టు రాజమండ్రి జైలుకు తరలించాలని పోలీసులను ఆదేశించింది. ఇదే సందర్భంలో తనకు రక్తం గడ్డకట్టే వ్యాధి (బ్లడ్ క్లాట్స్) ఉన్న దృష్ట్యా ఆస్పత్రిలో చికిత్స అందించాలని మిథున్‌రెడ్డి.. న్యాయస్థానానికి విన్నవించుకున్నారు.

రాజకీయ కుట్రలో భాగమే : వైసిపి అధినేత వైఎస్ జగన్

రాజకీయ కుట్రలో భాగంగానే వైసిపి ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని తప్పుడు కేసులో ఇరికించి జైలుకు పంపారని వైసిపి అధినేత జగన్ ఆరోపిం చారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మిథున్‌రెడ్డి అరెస్ట్‌ను ఖండిస్తున్నామన్నారు. బెదిరింపులు, హింస, లంచాలు, ప్రలోభాలతోనే ఈ కేసు అని పేర్కొన్నారు. ప్రజల తరపున పోరాడే వారి గొంతు మూయించే కార్యక్రమం తప్ప మరొకటి కాదన్నారు. వరుసగా మూడు సార్లు ఎంపిగా ఎన్నికైన మిథున్‌రెడ్డిని బలవంతపు వాంగ్మూలాల ద్వారా తప్పుడు కేసులో ఇరికించారన్నారు.

**కక్ష సాధింపులో భాగంగానే.. : పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

టిడిపి కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులో భాగంగానే తన కుమారుడు ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అరెస్టు చేసిందని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. తమ



కుటుంబం మీద ఉన్న కక్ష, విద్వేషంతోనే ఇలా కేసులు పెడుతున్నారని ఓ వీడియో సందేశంలో ఆదివారం ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ ఏ విధంగా ఇబ్బందులు పెడుతున్నారో చూస్తున్నామని, దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. గతంలోనూ ఎయిర్‌పోర్ట్ మేనేజరును కొట్టారని మిథున్‌రెడ్డిపై కేసు పెట్టారని, అది తప్పుడు కేసుగా తేలిందని గుర్తు చేశారు.

**అక్రమ అరెస్టులు : సజ్జల**

లిక్కర్ స్కామ్ పేరుతో అక్రమ అరెస్టులు చేస్తున్నారని వైసిపి రాష్ట్ర సమన్వయకర్త మిగతా 2లో
సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబుకు ధైర్యం ఉంటే తన హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్‌పై కేంద్ర దర్యాప్తు కోరాలన్నారు.

**భూ కుంభకోణాలపైనా చర్యలు : మంత్రి అనగాని**

లిక్కర్ స్కామ్‌తోపాటు భూ కుంభకోణాలు, ఇతర అవినీతి వ్యవహారాల్లో భాగమైన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. కల్తీమద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి, డిజిటల్ పేమెంట్లు లేకుండా రూ.వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిన వారిని సిట్ అధికారులు విచారణ జరిపి అరెస్టులు చేస్తున్నారని తెలిపారు.

### తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడినిచ్చే పంట

# రైతులకు ఉచితంగా మొక్కలు సరఫరా

మారుతున్న కాలానికి అనుగుణంగా రైతన్నలు దీర్ఘకాలికంగా ఆదాయాన్నిచ్చే పంటల సాగుపై దృష్టి సారిస్తున్నారు. అందుకనుగుణంగా వ్యవసాయ అధికారులు సరికొత్త వంగడాలను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. వెదురు మొక్కల్లో కొత్త రకం వంగడాలను (విత్తనాలు) అందుబాటులోకి తెచ్చి సీవోఈ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఫర్ ఫ్రూట్స్) సిద్ధం చేసింది. తక్కువ కాలంలోనే ఏళ్ల తరబడి ఆదాయాన్ని అందించే మొక్కలను రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా సరఫరా చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

త్రిపుర నుంచి విత్తనాలు : తెలంగాణ రాష్ట్ర ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు కొత్త రకం వెదురు మొక్కలను అందించాలని సర్కారు నిర్ణయించింది. ఇందుకోసం త్రిపుర రాష్ట్రం నుంచి శాస్త్రవేత్తల రిసెర్చ్? అనంతరం వెదురు వంగడాలను ఉద్యాన శాఖ అధికారులు తీసుకువచ్చారు. మొక్కలను రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రైతులకు ఎటువంటి చింతాలేకుండా ఉచితంగా సరఫరా చేయాలని అధికారులు నిర్ణయించారు. కావాలనుకునే రైతులు ఆయా జిల్లాలకు చెందిన ఉద్యానవన శాఖ అధికారులతో ధ్రువీకరణ పత్రం తీసుకొని రావాల్సి ఉంటుందని ఉద్యాన శాఖ అధికారి ఆశిష్ వెల్లడించారు. వీటి పంపిణీ వచ్చే నెల ఆగస్టులో ఉంటుందని తెలిపారు. మొదటి మూడు సంవత్సరాల పాటు అంతర పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.

"వెదురు మొక్కల కొత్త రకాలతో ఎన్నో రకాల



ప్రయోజనాలున్నాయి. ఒక్కో చెట్టు నుంచి ప్రతి సంవత్సరం 5 వరకు కొత్త కర్రలు (బొంగులు) వస్తాయి. ఎత్తు 25 అడుగుల వరకు ఉంటుంది. కర్ర మధ్యలో రంధ్రాలు ఉండవు. ఎటువంటి ముళ్లు ఉండవు. బుట్టల అల్లిక, అగర్ బత్తుల తయారీ, ఫర్నీచర్ తయారీ, విద్యుత్తు ఉత్పత్తి తదితర వంటి వాటిలో వీటిని ఉపయోగిస్తారు. రైతుకు నిరంతరం ఆదాయాన్ని సమకూర్చే వనరుగా వెదురు వ్యవసాయం మారుతుంది. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే ఆదాయం ఉంటుంది"

# ఇక సర్కారు బడుల్లో నో బ్యాక్ బెంచ్!

తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లోని తరగతి గదుల్లో ఇక బ్యాక్ బెంచ్‌లు కనిపించవు. 'యూ'ఆకారంలో బెంచీలను అమర్చి వినూత్నంగా విద్యాబోధన చేపట్టేందుకు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ సిద్ధమైంది. ఇటీవల వినేశ్ విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన మలయాళ సినిమా 'స్థానార్థి శ్రీకుట్టన్' క్లైమాక్స్' సీన్ స్ఫూర్తితో తొలుత ప్రయోగాత్మకంగా కేరళలోని కొల్లం జిల్లాలోని రామవిలాసం ఒకేషనల్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో అక్కడి అధికారులు ఈ

ఈ విధానం సత్ఫలితాలిచ్చినట్లుగా అధికారులు గుర్తించారు. కేరళతోపాటు ఒడిశా, పంజాబ్, తమిళనాడుల్లోని పలు పాఠశాలల తరగతి గదుల్లో కూడా విజయవంతంగా యూ ఆకారపు బెంచీల అమరిక విధానం అమలవుతున్న తీరు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ నేపథ్యంలో ఇటీవల హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి సికింద్రాబాద్ బోయనపల్లిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఒక తరగతి గదిలోని బెంచీ లను 'యూ'ఆకారంలో ఏర్పాటు చేయించారు. మధ్యలో టీచర్ నిలబడి పాఠాలు చెప్పే విధానాన్ని పరిశీలించారు. ఆ తర్వాత విద్యార్థులతో కూడా ముచ్చటించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇక అన్ని సర్కారు పాఠశాలలో యూ ఆకారంలో బెంచీలు ఏర్పాటు చేసి విద్యాబోధన జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

**సంప్రదాయ పద్ధతికి భిన్నంగా..**

సాధారణంగా బ్యాక్ బెంచ్ అనే పదం వినగానే సరిగ్గా చదవని పిల్లలు అందులో కూర్చుంటారన్న భావన అందరి మదిని తడుతుంది. అయితే వెనుక బెంచీల్లో ఉన్న విద్యార్థులు తక్కువ శ్రద్ధ, ముందు భాగంలో ఉన్నవారు ఎక్కువ శ్రద్ధ కనబర్చడంతోపాటు పాఠ్యాంశాలను సరిగ్గా అర్థం చేసుకోవడంలో కూడా వ్యత్యాసం ఉందని అధికారులు గుర్తించారు. యూ టైప్ సిట్టింగ్‌లో టీచర్ సందేహాలను



నివృత్తిలో వ్యక్తిగత శ్రద్ధ సాధ్యమవుతోందనే అంచనా అధికారుల్లో ఉంది. ఇది విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, అభ్యాస ప్రక్రియలో చురుగ్గా పాల్గొనేలా చేస్తుందని భావిస్తున్నారు. ఇది విద్యార్థి కేంద్రీకృత అభ్యాసానికి ప్రాధాన్యతనిస్తుందని, విద్యార్థులందరూ ఒకే స్థాయిలో అభ్యసన ప్రక్రియలో పాలుపంచుకోవడానికి అవకాశం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

**ఇంటరాక్టివ్ లెర్నింగ్..**

ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి వృత్తాకార, సెమీ%-%వృత్తాకార తరగతి గది అమరికలు కొన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో, ముఖ్యంగా ఇంటరాక్టివ్ లెర్నింగ్‌కు ప్రాధాన్యతనిచ్చే విద్యాసంస్థల్లో అమలులో ఉన్నాయి. ఫిన్‌లాండ్ వంటి దేశాలు విద్యార్థుల మధ్య పరస్పర చర్చలను ప్రోత్సహించడానికి ఇలాంటి అమరికలను ఉపయోగిస్తాయి. యూ%-%టైప్ అమరిక అనేది కేవలం కూర్చునే విధానాన్ని మార్చడం మాత్రమే కాకుండా, సమగ్రమైన సమానమైన విద్యావ్యవస్థను రూపొందించడంలో ఒక ముఖ్యమైన అడుగు అని అధికారులు భావిస్తున్నారు.

## వరంగల్‌కు వరాల జల్లు

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం జరిగిన సమావేశంలో యంగ్ స్పోర్ట్స్ స్కూల్ స్థాపనతో పాటు స్టేడియం అంశంపై ప్రధానంగా చర్చించారు. ఈ మేరకు సీఎంకు వినతిపత్రం సమర్పించారు. అందుకు సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, విదేశీ పెట్టుబడులను ఆకర్షించినందుకు ఎమ్మెల్యేలు సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## సింహవాహిని అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మల్లు భట్టి విక్రమార్కని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. బోనాలు ప్రశాంతంగా అత్యంత భక్తి భావంతో కొనసాగుతున్నాయని తెలిపారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి రాష్ట్ర ప్రజలను చల్లగా చూడమని వేడుకున్నానని అన్నారు. దాదాపు రూ.1290 కోట్లతో దేవాదాయ శాఖకు నిధులు విడుదల చేశామని వెల్లడించారు. రూ.20 కోట్ల నిధులు హైదరాబాద్‌లో బోనాల కోసం విడుదల చేశామని ప్రకటించారు. ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. మహంకాళి అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

**అమ్మవారి దర్శించుకున్న ప్రముఖులు**

సింహవాహిని మహంకాళి అమ్మవారి దర్శనం కోసం పలువురు ప్రముఖులు క్యూ కడుతున్నారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ కవిత, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన దర్శించుకున్నారు.

**లాల్ దర్వాజా బోనాల ఉత్సవాల్లో మొదటిసారి పాల్గొన్నా:మంత్రి వాకాటి శ్రీహరి**

లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాల ఉత్సవాల్లో మొదటిసారి పాల్గొన్నానని మంత్రి వాకాటి శ్రీహరి తెలిపారు. అమ్మవారి దయతో అందరూ సుభిక్షంగా ఉండాలని, తెలంగాణ ప్రభుత్వానికి అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని మంత్రి వాకాటి శ్రీహరి కోరుకున్నారు.

**అమ్మవారికి బోనం సమర్పించిన ఎమ్మెల్సీ కవిత**

అమ్మవారి బోనాల జాతరలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. అమ్మవారికి బోనం సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వచనాలు తీసుకున్నారు కవిత. తెలంగాణ ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. సుమారు 117 సంవత్సరాల చరిత్ర అమ్మవారికి ఉందని తెలిపారు. అమ్మవారి దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్సీ కవిత కోరుకున్నారు.

## చదువు ఒక్కటే కాదు - ఆటపాటలకూ మార్కులు!

-మొదటిపేజీ తరువాయి

సంగీతం, నాట్యం, ప్రసంగం వంటివాటిలో ప్రతిభ ఉండొచ్చు.

ఈ రాష్ట్రాలు మినహా : ఈ మేరకు విద్యార్థి వ్యక్తిత్వాన్ని, పురోగతిని, సృజనాత్మకతను ఒక్కమాటలో చెప్పాలంటే సమగ్ర చరిత్రను చెప్పేలా ఈ కార్డును రూపొందించనున్నారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాలు తప్ప మిగతా రాష్ట్రాలన్నీ ఈ విద్యా సంవత్సరం (2025-26) నుంచే ఈ విధానాన్ని పాఠశాలల్లో అమలు చేస్తామని కేంద్రానికి తెలిపాయి.

తల్లిదండ్రుల అభిప్రాయాలు : విద్యార్థుల కుటుంబ వివరాలు, ఆధార్ సంఖ్య, మొబైల్ నంబరు, వివిధ పరీక్షల్లో (ఫార్మేటివ్ అసెస్‌మెంట్, సమ్మేటివ్ అసెస్‌మెంట్) మార్కులు ఇప్పటి వరకు ఉన్నాయి. కొత్తగా గత విద్యాసంవత్సరం ఫలితాలు ఎలా ఉన్నాయో కూడా ఈ కార్డులో పొందుపరుస్తారు. అలాగే విద్యార్థి గురించి ఉపాధ్యాయుల అభిప్రాయాలు ఉంటాయి. విద్యార్థికి పాఠశాల నుంచి ఎలాంటి సహకారం అవసరం, తదితర అంశాలపై తల్లిదండ్రుల అభిప్రాయాన్ని తీసుకుంటారు. పిల్లలు ఎలాంటి పురోగతి సాధిస్తున్నారో కూడా అభిప్రాయాన్ని పొందుపరుస్తారు.

తోటి విద్యార్థుల అభిప్రాయాలు : విద్యార్థుల గురించి వారి అభిప్రాయాలతోపాటు తోటి విద్యార్థుల అభిప్రాయాలనూ తీసుకుంటారు. ఇంట్లో చదువుకునేందుకు ఉన్న విద్యా వనరులైన పుస్తకాలు, దినపత్రిక, మొబైల్, ఇంటర్నెట్ వంటివి అందుబాటులో ఉన్నాయో లేదో పొందుపరుస్తారు. విద్యార్థుల స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలను కూడా తెలుసుకుని రాస్తారు. చదువుతోపాటు విషయాన్ని అర్థం చేసుకునే సామర్థ్యం, సృజనాత్మకత, సమస్యను పరిష్కరించే నేర్పు వంటి వాటిని ఉపాధ్యాయులు పరిశీలిస్తారు. ఆయా వివరాలను పత్రంలో పొందుపరుస్తారు.

ఆన్‌లైన్‌లోనూ అందుబాటులో : ఈ కార్డులను ఆన్‌లైన్‌లోనూ భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ అధికారులకు సూచించారు. ప్రత్యేక యాప్ తయారీపైనా దృష్టి సారించారు. ఇటీవలే కార్డు నమూనా రూపకల్పనపై ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు, ఎంఈవోలు, ఇతర అధికారులతో కార్యశాల నిర్వహించారు. మరో వారంలో ప్రభుత్వానికి అందజేస్తామని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. ఆమోదం అనంతరం సమగ్ర శిక్షా అధికారులు కార్డులను ముద్రించి పాఠశాలలకు సరఫరా చేస్తారు.

## నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి నష్టం జరగవద్దు

**జైపూర్:** నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి నష్టం జరగొద్దని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జైపూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జనాభా నియంత్రణను అద్భుతంగా పాటించిన దక్షిణాదికి నష్టం జరగకూడద న్నారు. " బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విమర్శలు వస్తున్నాయి. రాజకీయలబ్ధి కోసం విద్వేషాలు సృష్టించడం చాలా సులభం. ప్రజలు రోడ్ల మీద ధర్నాలు చేయనంత మాత్రాన అంతా బాగుందని అనుకోవద్దు. ప్రజలు రాజకీయ పార్టీలు, వ్యవస్థ మీద చాలా అసంతృప్తిగా ఉన్నారు" అని చెప్పారు. హిందీ భాష గురించి మాట్లాడుతూ.. భాష అనేది మాట్లాడానికే కాదని, సంస్కృతికి ఒక గుర్తింపు లాంటిదన్నారు. భారత్‌లో 22 అధికార భాషలు, 300 అనాధికార భాషలు ఉన్నాయని చెప్పారు. తాము ఎవరిపైనా తెలుగు భాషను రుద్దనప్పుడు.. వాళ్లు (కేంద్రం) ఎందుకు హిందీని ఇతరులపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు.

భారతదేశానికి జాతీయ భాష అవసరం లేదని, హిందీని తమపై రుద్దకూడదని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారిన హిందీ భాషా అంశంపై ఆయన మాట్లాడారు. జైపూర్‌లో జరిగిన టాక్ జర్నలిజం 2025లో భాగంగా జరిగిన చర్చలో భాష విషయంలో గట్టి వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో కేటీఆర్, విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థి జాతీయ భాష గురించి అడగగా... హిందీ జాతీయ భాష కాదని, భారతదేశంలో అనేక అధికారిక భాషలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు. "ఏ భాష అయినా భావవ్యక్తీకరణకు ఓ సాధనం మాత్రమే. అది ఒక సాంస్కృతిక చిహ్నం. భారత్ లో 20 అధికారిక భాషలు, 300 అనధికార భాషలు ఉన్నాయి. హిందీ మాట్లాడేవారు ఎక్కువ ఉన్నారని హిందీ భాషను మా మీద రుద్దుతామంటే కుదరదు. తెలుగు భాషను జాతీయ భాషగా చేయాలని ప్రతిపాదిస్తే మిగతా ప్రాంతాల వారు ఒప్పుకుంటారా? 70-80 ఏళ్ళు దేశం బాగుంటే, మళ్లీ జాతీయ భాష ఎందుకు?" అని ప్రశ్నించారు. హిందీ భాషకు బడ్జెట్‌లో రూ. 50 కోట్లు కేటాయించి, తెలుగు, బెంగాలీ భాషలకు ఎందుకు నిధులు ఇవ్వలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల ప్రజలపై తెలుగును రుద్దనప్పుడు హిందీని తమపై ఎందుకు రుద్దుతున్నారని ఆయన నిలదీశారు. దేశంలో అత్యధికంగా మాట్లాడే భాష హిందీ అయినప్పటికీ, హిందీ నేర్చుకోవాలా వద్దా అనేది ప్రజలకే వదిలేయాలని, దానిని వారిపై బలవంతంగా రుద్దకూడదని ఆయన అన్నారు.

## బిజినెస్

### రోజూ 2జీబీ హైస్పీడ్ డేటాతో జియో కొత్త ప్లాన్




ప్రముఖ ప్రైవేట్ టెలికాం ఆపరేటర్ రిలయన్స్ జియో రోజూ 2జీబీ హైస్పీడ్ డేటాతో రూ .1049 ప్రత్యేక ప్రీపెయిడ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. రోజువారీ హై-స్పీడ్ డేటా, అపరిమిత కాలింగ్, టాప్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లకు ఉచిత యాక్సెస్ అందించే ప్రీపెయిడ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే ఈ జియో ప్లాన్ మీకు సరిగ్గా సరిపోతుంది. ఈ ప్లాన్ ప్రయోజనాలేంటో ఇక్కడ వివరంగా తెలుసుకోండి.. ఈ రూ .1049 జియో ప్లాన్ మొత్తం 84 రోజులు చెల్లుబాటు అవుతుంది. ఇందులో ప్రతిరోజూ 2 జీబీ హై-స్పీడ్ డేటా లభిస్తుంది. అంటే మొత్తం 84 రోజుల్లో మొత్తం 168 జిబి డేటా ఆనందించవచ్చు. దీంతోపాటు అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు కూడా లభిస్తాయి. ఈ ప్లాన్ అతిపెద్ద ఫీచర్ ఇది అందించే ఉచిత ఓటీటీ యాక్సెస్. వినియోగదారులు ఎటువంటి అదనపు రుసుము చెల్లించకుండా అనేక ప్రసిద్ధ స్ట్రీమింగ్ సర్వీసులకు యాక్సెస్ పొందుతారు. వీటిలో అమెజాన్ ప్రైమ్ లైట్ (84 రోజులు చెల్లుబాటు అవుతుంది), సోనీలివ్, జీ5, జియోటీవీ, జియో హాట్‌స్టార్ (90 రోజులు, ఒకసారి చెల్లుబాటు అవుతుంది) వంటివి ఉన్నాయి. ఈ రీఛార్జ్ ప్లాన్ 50 జీబీ జియోఏఐక్లౌడ్ స్టోరేజ్, ఉచిత 5జీ డేటా (5జీ ఫోన్ అయి ఉండి 5జీ నెట్‌వర్క్ అందుబాటులో ఉంటే మాత్రమే) వంటి జియో నుండి కొన్ని ఇతర ప్రత్యేక ప్రయోజనాలను కూడా అందిస్తుంది.

### రికార్డు స్థాయిలో యూపీఐ చెల్లింపులు.. నెలకు 18 బిలియన్ లావాదేవీలు

ఇంటర్నెట్ డెస్క్: మన దేశంలో యూపీఐ లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. ఇలా చెల్లింపుల చేయడంలో భారత్ ప్రపంచ అగ్రగామిగా నిలిచిందని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) తాజాగా విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. నేడు మన దేశంలో ప్రతి నెలా 1800 కోట్లకు పైగా యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయని ఐఎంఎఫ్ తెలిపింది. ఈ ఏడాది జూన్‌లో రూ.24.03 లక్షల కోట్లు యూపీఐ (%బజూఅ్‌ తీఖఅయిఖ్‌ఖశీఅ%) ద్వారా బదిలీ అయ్యాయి. మొత్తం 18.39 బిలియన్ లావాదేవీలు నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో 13.88 బిలియన్ లావాదేవీలు కాగా.. 32శాతం వృద్ధి నమోదైంది. ప్రస్తుతం 49.1 కోట్ల మంది సామాన్య ప్రజలు, 6.5 కోట్ల మంది వ్యాపారులు ఈ యూపీఐ సేవలను వినియోగిస్తున్నారు. 675 బ్యాంకులు యూపీఐ గొడుకు కిందకు వచ్చాయి. ప్రస్తుతం దేశంలో మొత్తం డిజిటల్ చెల్లింపుల్లో 85 శాతం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయి. ప్రపంచంలో రియల్ టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో 50 శాతం ఒక్క భారతదేశంలోనే జరుగుతున్నాయి. నేడు భారత్‌తో పాటు యూఏఈ, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్ వంటి ఏడు దేశాల్లో యూపీఐ సేవలను అనుమతిస్తున్నాయి. బ్రిక్స్ సభ్యత్వ దేశాలకు యూపీఐని విస్తరించాలని రిజర్వు బ్యాంకు యోచిస్తోంది. సురక్షితమైన, వేగవంతమైన లావాదేవీల వల్ల యూపీఐ చెల్లింపులు ప్రజల్లో ఇంత ఆదరణ పొందాయి. 2016లో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రారంభించిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ప్రజల్లోకి విస్తృతంగా చొచ్చుకుపోయింది. అప్పటి నుంచి క్రమంగా యూపీఐ వాడకం పెరుగుతూ వస్తోంది. " భారత్‌లో ఇప్పుడు నగదు, కార్డు ఆధారిత చెల్లింపులతో పోలిస్తే డిజిటల్ పేమెంట్లు ఎక్కువగా జరుగుతున్నాయి. లక్షలాది ప్రజలు, చిన్న వ్యాపారులు దీనిపైనే ఆధారపడుతున్నారు. సురక్షితమైన, తక్కువ ధరకు అందుబాటులో ఉండడం ద్వారా ఆర్థిక వ్యవస్థ మెరుగుపడడానికి యూపీఐ ఒక శక్తిమంతమైన సాధనంగా మారింది" అని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) తెలిపింది.

# భారతీయ సంపన్నులు.. బంగారం నుంచి క్రిప్టో వైపు!

కొన్ని తరాలుగా భారత్‌లో పెట్టుబడులకు అత్యున్నత మార్గంగా పుత్తడి ఉంది. కుటుంబ ఆస్తి నుంచి పెళ్లి బహుమతుల వరకు ప్రజలు దీనినే అత్యధికంగా నమ్మేవారు. కానీ, ఇప్పుడు క్రిప్టో కరెన్సీల రాకతో పరిస్థితుల్లో మార్పులు వస్తున్నాయి. ఒకప్పుడు పుత్తడిలో పెట్టే మొత్తాల్లో కొంత భాగాన్ని బిట్‌కాయిన్ వంటి క్రిప్టోల్లో ఇన్వెస్ట్ చేస్తున్నారు.

**మార్పునకు కారణమేంటి?**

ఇరవై ఏళ్ల క్రితం అసలు ఎటువంటి మనుగడ లేని క్రిప్టోలపై ఇప్పుడు అంతగా మొగ్గు చూపడానికి కారణాలున్నాయి. ముద్రెక్స్ సీఈవో ఎదుల్ పటేల్ దీనిపై ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ గతేడాది అమెరికా ఎన్నికలు ముగిసిన తర్వాత నుంచి క్రిప్టోలపై ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి పెరిగిందన్నారు. "ముఖ్యంగా భారత్‌లో అత్యధిక హెచ్ఎన్ఐలు, ఫ్యామిలీ ఆఫీస్‌లు క్రిప్టోల్లో పోర్టు ఫోలియోలను బలోపేతం చేసుకోవడం మొదలుపెట్టాయి. మా సంస్థలో 30శాతం వీటి నుంచే వస్తున్నాయి. గతంలో వారు కేవలం 2-5శాతం మధ్యలోనే డిజిటల్ అసెట్స్‌లో పెట్టుబడులుగా పెట్టేవారు. వీటిల్లో బిట్‌కాయిన్, ఎథెరియం, సొలాననే 70శాతం వరకు ఉన్నాయి" అని పేర్కొన్నారు.

**వేగంగా పెరిగిన బిట్‌కాయిన్..**

ఈ డిజిటల్ అసెట్స్‌లో కూడా బిట్‌కాయిన్ చాలా బలంగా ఉంది. పలు సంస్థలు ఆసక్తి చూపడం, నియంత్రణ సంస్థల రూల్స్ దీనికి అనుకూలంగా మారాయి. క్రిప్టో మార్కెట్ పరిపక్వత సాధించే కొద్దీ.. దాని ధర కూడా వేగంగా స్థిరపడుతోంది. దీంతో దీర్ఘకాలిక పెట్టుబడులకు ఆకర్షణీయంగా మారింది. దీనికి తోడు భారతీయ సంపన్న



పెట్టుబడిదారుల ఆలోచనా తీరు వేగంగా మారుతోంది. డిజిటల్ అసెట్స్‌లో పెట్టుబడి పెట్టొచ్చా అని గతంలో ఫండ్ మేనేజర్లను అడిగేవారు. ఇప్పుడు తమ పోర్టు ఫోలియో విస్తరణ కోసం ఎంత ఇన్వెస్ట్ చేయవచ్చనే స్థితికి వచ్చారు. దీనిపై కాయిన్ డీసీఎక్స్ సహ వ్యవస్థాపకుడు సుమిత్ గుప్తా స్పందిస్తూ.. బ్లాక్‌రాక్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు బిట్‌కాయిన్ ఈటీఎఫ్‌లు వంటివి ప్రారంభించడం ఇన్వెస్టర్లలో నమ్మకం పెంచిందన్నారు. ఇవి కేవలం టెక్నాలజీకి సంబంధించినవే కాదు.. ప్రధాన ఫైనాన్షియల్ మార్కెట్లలో భాగం అనే సంకేతాలను పంపాయన్నారు.

**రిస్క్ ఎక్కువే..**

బిట్‌కాయిన్లలో పెట్టుబడులకు రిస్క్ కూడా ఎక్కువగానే ఉంటోంది. ఈ నేపథ్యంలో ఫండ్ మేనేజర్లు కూడా ఎక్కువ మొత్తం పెట్టుబడులు పెట్టి రిస్క్ చేయడంలేదు. కేవలం పోర్టుఫోలియోల్లో 2-5శాతం మాత్రం ఇన్వెస్ట్ చేయాలని సూచిస్తున్నారు. కాయిన్ డీసీఎక్స్ వ్యవస్థాపకులు గుప్తా మాట్లాడుతూ పెట్టుబడిదారులు కూడా బలమైన మూలాలున్న బిట్‌కాయిన్, ఎథెరియం వంటి వాటిని ఎంచుకొంటున్నార న్నారు. ఇక ఫ్యామిలీ ఆఫీసుల్లో (ప్రైవేటు కంపెనీలు) కూడా డిజిటల్ అసెట్స్‌ను చూసుకొనేందుకు ప్రత్యేక బృందాలును ఏర్పాటు చేసుకొంటున్నట్లు వెల్లడించారు. ఇక బిట్‌కాయిన్లు గత పదేళ్లలో 70% రిటర్నులు ఇవ్వగా.. అదే బంగారంలో 6-8 శాతం మాత్రమే ఉండటం కూడా హెచ్ఎన్ఐలను ఆకర్షిస్తోంది. ఇక టెక్ ప్రియులు, సంపన్న కుటుంబాల్లో తర్వాత తరం వారసులు తమ ఆస్తుల్లో వైవిధ్యం కోసం క్రిప్టోలను పరిగణనలోకి తీసుకొనేలా ప్రభావితం చేస్తున్నారు.

**పన్నుభారం అధికమే..**

క్రిప్టోకరెన్సీలు చాలా వేగంగా మారిపోతుంటాయి. విలువ పెరిగినా.. పడినా నష్టం భారీగానే ఉంటుంది. భారత్‌లో వీటిపై సంపాదించే మొత్తంలో సరాసరి 30 శాతం క్రిప్టోగెయిన్స్ పన్ను చెల్లించాలి. 1 శాతం టీడీఎస్ ఉంటుంది. దీంతో హెచ్ఎన్ఐలు స్ట్రేటజీ, పొజిషన్ సీజింగ్, హ్యాక్స్, ఇతర తప్పులు చోటు చేసుకోకుండా నిపుణుల సాయం తీసుకొంటున్నారు. ప్రస్తుతానికి అయితే బంగారాన్ని క్రిప్టోలు భర్తీ చేయలేవు కానీ.. ఇన్వెస్ట్‌మెంట్లలో దాని తర్వాత స్థానంలో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. వచ్చే ఐదేళ్లలో భారత్‌కు సంబంధించిన సంపద ప్రణాళికల్లో క్రిప్టోలు కీలక భాగం సొంతం చేసుకొంటాయి. హెచ్ఎన్ఐల పోర్టు ఫోలియోల్లో 5-10శాతం వరకు ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు.

# ఆర్ఎఫ్‌సీఎల్..షట్‌డౌన్

**పెద్దపల్లి :** మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టుంది పెద్దపల్లి జిల్లాలోని రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) పరిస్థితి. అసలే దేశంలో యూరియా కొరత వేధిస్తున్న క్రమంలో తెలంగాణతో పాటు ఆరు రాష్ట్రాల్లో యూరియా సరఫరా చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్ ఎఫ్‌సీఎల్ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో మళ్లీ మూతప డింది. ఈ నెల 16న అమ్మోనియా కనెక్టర్ పైప్‌లైన్ లీక్ కావడంతో ప్లాంట్‌ను షట్ డౌన్ చేశారు. మూడు రోజులుగా మరమ్మతులు చేపడుతున్నప్పటికీ ఇప్పట్లో పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. తిరిగి ప్లాంట్ అందుబాటులోకి రావడానికి కనీసం 20 రోజుల వరకూ సమయం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. 2025-26లో కేంద్ర, ఎరువులు రసాయనాల మంత్రిత్వ శాఖ 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించింది. అయితే, ప్లాంట్ వార్షిక మరమ్మతుల నేపథ్యంలో ఈ ఏడాది మే 6న ప్లాంట్ షట్ డౌన్ చేసి, తిరిగి జూన్ 13న పునరుద్ధరించారు. జూన్‌లో 46,347.57 మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి జరిగింది. కర్మాగారంలో ఉత్పత్తి అయిన యూరియాలో ఏప్రిల్, జూన్ నెలలకు గాను రాష్ట్రానికి 30 శాతం మాత్రమే కేటాయించారు. మరింత యూరియా అవసరమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఇటీవలే కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ కమిషనర్‌ను కలిసి విజ్ఞప్తి చేసినప్పటికీ.. ప్రస్తుత షట్ డౌన్ కారణంగా అసలుకే మోసం వచ్చింది. దాదాపు 25 రోజుల వరకూ ఉత్పత్తి నిలిచిపోయే అవకాశం ఉండటంతో యూరియా మరింత కొరత ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**జెడ్ఎల్‌డీ లేకపోవడం వల్లే ..**

ఆర్ఎఫ్‌సీఎల్‌ను 2021లో రూ. 6,500 కోట్ల వ్యయంతో



నిర్మించారు. మొత్తం ఈ ప్లాంట్ ద్వారా రోజుకు 3,850 మెట్రిక్ టన్నుల యూరియా, 2,200 మెట్రిక్ టన్నుల అమ్మోనియా ఉత్పత్తి చేయడమే లక్ష్యం కాగా, తరచూ సాంకేతిక సమస్యలు వెంటాడుతుండటంతో లక్ష్యాన్ని అందుకోలేకపోతున్నారు. ప్లాంట్ నిర్మించిన సమయంలోనే మిషనరీతో పాటు జీరో లిక్విడ్ డిశ్చార్జ్(జెడ్ఎల్‌డీ)ని సైతం నిర్మించాల్సి ఉండగా, దీనిని నిర్లక్ష్యం చేశారు. ఈ క్రమంలోనే తరచూ సమస్యలు అధికం అవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ జెడ్ఎల్‌డీ నిర్మాణానికి దాదాపుగా రూ.150 కోట్ల దాకా ఖర్చయ్యే అవకాశం ఉండగా, యాజమాన్యం వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తున్నది.

# చరిత్ర సృష్టించేందుకు 25 పరుగుల దూరంలో శుబ్‌మన్ గిల్

ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టు కోసం శుబ్‌మన్ గిల్ సారథ్యంలోనే భారత జట్టు మాంచెస్టర్‌లో అడుగుపెట్టింది. ఆదివారం నుంచి మూడు రోజుల పాటు ఓల్డ్ ట్రాఫర్డ్ మైదానంలో టీమిండియా తీవ్రంగా శ్రమించనుంది. సిరీస్ సమమే లక్ష్యంగా భారత్ బరిలోకి దిగనుంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియా కెప్టెన్ శుబ్‌మన్ గిల్‌ను ఓ అరుదైన రికార్డు ఊరిస్తోంది. ఇంగ్లండ్ గడ్డపై ద్వైపాక్షిక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆసియా బ్యాటర్‌గా చరిత్ర సృష్టించేందుకు గిల్ సిద్ధంగా ఉన్నాడు. ప్రస్తుతం ఈ రికార్డు పాకిస్తాన్ క్రికెట్ దిగ్గజం మహ్మద్ యూసుఫ్ పేరిట ఉంది. అతడు 2006 ఇంగ్లండ్ టూర్‌లో భాగంగా నాలుగు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో 90.14 సగటుతో 631 పరుగులు చేశాడు. అతడి అత్యధిక వ్యక్తిగత స్కోర్ 202గా ఉంటుంది. ఇప్పుడు మాంచెస్టర్‌లో శుబ్‌మన్ మరో 25 పరుగులు సాధిస్తే.. యూసుఫ్ ఆల్‌టైమ్ రికార్డును బ్రేక్ చేస్తాడు. ప్రస్తుత సిరీస్‌లో గిల్ ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లు ఆడి 101.16 సగటుతో 607 పరుగులు చేశాడు. తొలి టెస్టులో సెంచరీతో చెలరేగిన గిల్.. అనంతరం బర్మింగ్‌హామ్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో




ఏకంగా ద్విశతకంతో మెరిశాడు. అతడి అత్యధిక స్కోర్ 269గా ఉంది.

**ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆసియా బ్యాటర్లు**

మహ్మద్ యూసుఫ్ (పాకిస్తాన్) - 2006లో 4 మ్యాచ్‌ల్లో 631 పరుగులు

శుభ్‌మన్ గిల్ (భారత్) - 2025లో 3 మ్యాచ్‌ల నుండి 607 పరుగులు

రాహుల్ ద్రవిడ్ (భారత్) - 2002లో 4 మ్యాచ్‌ల నుండి 602 పరుగులు

విరాట్ కోహ్లీ (భారత్) - 2018లో 5 మ్యాచ్‌ల నుండి 593 పరుగులు

సునీల్ గవాస్కర్ (భారత్) - 1979లో 4 మ్యాచ్‌ల నుండి 542 పరుగులు

సలీమ్ మాలిక్ (పాకిస్తాన్) - 1992లో 5 మ్యాచ్‌ల నుండి 488 పరుగులు

**గిల్‌కు కఠిన పరీక్ష..**

కాగా మాంచెస్టర్ టెస్టు రూపంలో గిల్‌కు కఠిన పరీక్ష ఎదురు కానుంది. ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో ప్రస్తుతం భారత్ 1-2తో వెనుకబడి ఉంది. తొలి టెస్టులో ఓడిన అనంతరం టీమిండియా రెండో టెస్టులో ఘన విజయం సాధించింది. ఆ తర్వాత లార్డ్స్ టెస్టులో అనూహ్యంగా ఓటమి పాలైంది. దీంతో ఇప్పుడు నాలుగో టెస్టు భారత జట్టుకు చాలా కీలకంగా మారింది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలవకపోతే సిరీస్ కోల్పోనుంది. కాబట్టి ఈ మ్యాచ్‌లో గిల్ తన కెప్టెన్సీతో జట్టును ఎలా నడిపిస్తాడో అని ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

# ఆస్ట్రేలియా తుది జట్టు ప్రకటన.. డేంజరస్ ప్లేయర్ అరంగేట్రం

మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో వెస్టిండీస్‌ను వైట్‌వాష్ చేసిన ఆస్ట్రేలియా జట్టు.. ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లో సత్తాచాటేందుకు సిద్ధమైంది. ఆసీస్-వెస్టిండీస్ మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆదివారం(జూలై 20) నుంచి ప్రారంభం కానుంది. ఈ క్రమంలో తొలి మ్యాచ్ కోసం తమ ప్లేయింగ్ ఎలెవన్‌ను ఆస్ట్రేలియా మెనెజ్‌మెంట్ ప్రకటించింది. ఈ మ్యాచ్‌తో యువ సంచలనం, విధ్వంసకర ఆల్‌రౌండర్ మిచెల్ ఓవెన్ ఆసీస్ తరపున అంతర్జాతీయ అరంగేట్రం చేయనున్నాడు. తొలి టీ20 కోసం ఎంపిక చేసిన తుది జట్టులో ఓవెన్‌కు చోటు దక్కింది. ఓవెన్ గత కొంత కాలంగా టీ20 క్రికెట్‌లో దుమ్ములేపుతున్నాడు. బిగ్‌బాష్ లీగ్ 2024-25 సీజన్‌లో లో ఓవెన్ 452 పరుగులు చేసి లీడింగ్ రన్?స్కోరర్‌గా నిలిచాడు. సిడ్నీ థండర్‌తో జరిగిన ఫైనల్లో మ్యాచ్‌లో ఓవెన్ విధ్వసకర సెంచరీతో చెలరేగాడు. ఆ తర్వాత ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ తరపున ఎంట్రీ ఇచ్చినప్పటికి



పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. కానీ ఇటీవల జరిగిన మేజర్ లీగ్ టీ20 క్రికెట్‌లో మాత్రం ఆల్‌రౌండ్ ప్రదర్శనలతో ఓవెన్ ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే జాతీయ జట్టు తరపున అరంగేట్రం చేయనున్నాడు. తొలి టీ20కు మాథ్యూ షార్ట్ గాయం కారణంగా దూరమయ్యాడు. అతడి స్దానంలో ఫ్రేజర్ మెక్‌గర్క్ తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు. అదేవిధంగా ఐపీఎల్-2025 సీజన్‌లో గాయపడ్డ ఆల్‌రౌండర్ టిమ్ డేవిడ్ కూడా తిరిగి ఆసీస్ ప్లేయింగ్ ఎలెవన్‌లోకి వచ్చాడు. కాగా ఈ సిరీస్‌కు సీనియర్ ప్లేయర్లు ప్యాట్ కమ్మిన్స్, మిచెల్ స్టార్క్, జోష్ హాజిల్‌వుడ్ దూరమయ్యారు.

## స్పోర్ట్స్

### అక్కడ రద్దు.. మరి ఆ రెండు టోర్నీల్లోనూ భారత్ - పాక్ పోరు పరిస్థితేంటి?




**ఇంటర్నెట్ డెస్క్:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ పట్ల బీసీసీఐ మరింత కఠిన వైఖరిని అవలంభిస్తోంది. ఇప్పటి వరకూ కేవలం ఐసీసీ టోర్నీల్లోనే ఇరు జట్లు ఆడాయి. పహల్గాం దాడి అనంతరం పాక్‌తో ఏ వేదికపైనా ఆడేది లేదని బీసీసీఐ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. మాజీ క్రికెటర్లు కూడా దాయాదితో ఎలాంటి సంబంధాలు వద్దని గట్టిగా చెప్పారు. ఇప్పుడు వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లోనూ భారత్ - పాక్ మ్యాచ్ రద్దు అయిన సంగతి తెలిసిందే. శిఖర్ ధావన్, హర్భజన్, యువరాజ్ సింగ్.. ఇలా మాజీలు ఆ దేశంతో ఆడబోమని తెగేసి చెప్పడంతో నిర్వాహకులు మ్యాచ్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రభావం కేవలం ఇదొక్క టోర్నీ మీదే కాకుండా.. భవిష్యత్తులోనూ కొనసాగే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే ఆసియా కప్ నిర్వహణ కోసం ఓ వైపు ఏసీసీ మీటింగ్ పెట్టాలని చూస్తోంది. బంగ్లాదేశ్ రాజధాని ఢాకా దీనికి వేదిక. అయితే, ఈ సమావేశానికి మేం వచ్చేది లేదని.. వేదిక మార్చాలని ఇప్పటికే బీసీసీఐ స్పష్టం చేసింది. ఏసీసీ అధ్యక్షుడు మోసిన్ నక్వీ పాక్ మంత్రిగానూ ఉన్నారు. వేదిక మార్పుపై ఆయన సానుకూలంగా లేరు. దీంతో ఆసియా కప్ నిర్వహణ కూడా కష్టమేనని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. దాయాదితో ఏ దశలోనూ ఆడే అవకాశం లేదని చెబుతున్న క్రమంలో ఆసియా కప్ నుంచి భారత్ వైదొలగడం లేదా పాక్‌ను తప్పించే అవకాశాలు ఉన్నాయి. టీమ్‌ఇండియా లేకుండా టోర్నీ నిర్వహణకు మిగతా బోర్డులు ముందుకు రావు. ఆర్థికంగానూ నష్టాలు ఉంటాయని వాటి భయం. ఐసీసీ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్‌లో ఆసియా కప్ జరగాల్సి ఉంది. గత ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలోనూ పాకిస్థాన్‌కు భారత్ వెళ్లని సంగతి తెలిసిందే. అప్పుడు దుబాయ్‌లోనే టీమ్‌ఇండియా మ్యాచ్‌లను ఆడింది. ఇప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తేనే పాల్గొంటామని బీసీసీఐ స్పష్టం చేసింది.

వచ్చే ఏడాది పొట్టి కప్..

కేవలం ఆసియాకప్ మాత్రమే కాకుండా.. మరో భారీ టోర్నీ ముందుంది. వచ్చే ఏడాది టీ20 ప్రపంచ కప్ జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా టీమ్‌ఇండియా బరిలోకి దిగనుంది. 20 జట్లు పాల్గొనే ఈ మెగా టోర్నీలో భారత్ - పాక్ మ్యాచ్ హైలైట్ అనడంలో సందేహం లేదు. మరోవైపు కేంద్ర క్రీడల మంత్రి మాత్రం 'అంతర్జాతీయ వేదికలపై పాక్‌తో భారత్ ఆడటంలో తమకు ఎలాంటి సమస్య లేదు' అని వ్యాఖ్యానించడం గమనార్హం. హాకీ ఆసియా కప్, జూనియర్ వరల్డ్ కప్ కోసం పాక్ క్రీడాకారులకు వీసా మంజూరు చేయడంపై సానుకూలంగా స్పందిస్తామని చెప్పారు. మరి అప్పటికైనా ఇరుదేశాల మధ్య పరిస్థితులు సద్దుమణిగితేనే ప్రపంచ కప్ మ్యాచ్‌ను చూసే అవకాశం ఉంటుంది. లేకపోతే ఆ మెగా టోర్నీలోనూ భారత్ - పాక్ మ్యాచ్ లేనట్లే.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143